ప్రకాశం పంతులు గొప్ప సంఘ సంస్కర్త

టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు

రవీంద్రభారతి, డిసెంబర్ 22 : టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప సంఘ సంస్కర్తఅని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. ఆదివారం టంగూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నగరంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రరావు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో డా.సి. మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ నరసింహారావు, టంగుటూరి శ్రీరామ్, నిరంజన్ దేశాయ్, భుజంగరావు, రాజశేఖర్, రాధాకృష్ణ, గూండాల్‌రెడ్డి, రంగనాథ్, వాణిప్రదీప్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వీర వనితలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు సునీతారెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 22 : నేటి తరం యువతులు విద్య, ఉపాధితో పాటు నాటి వీర వనితల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీతారెడ్డి అన్నారు. యువతులు సున్ని తత్వంతో పాటు శూరత్వం కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ మేరకు ఆదివారం అష్టలక్ష్మి దేవాలయం సమీపంలో విశ్వహిందూ పరిషత్ యువతి విభాగం దుర్గావాహిని సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు 1500 మంది దుర్గా వాహిణి యువతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సుమారు వంద మంది చిన్నారులు భరతమాతతో పాటు వీర మాతల వేశధారణలతో అలరించిన ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో భరతమాత, రాణి దుర్గావతి, అహల్యాబాయి హోల్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. యువతులు ఆరోగ్య విషయంలో దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్మాత్మిక ప్రవచన కర్త డాక్టర్ శిల్ప, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు భోజన పల్లి నరసింహమూర్తి, కార్యదర్శి లక్ష్మీనారాయణ, వీహెచ్‌పీ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి శశిధర్, మాతృశక్తి రాష్ట్ర కన్వీనర్ పద్మశ్రీ, దుర్గా వాహిని నాయకులు సింధూజ, మాధవి, ఉమారాణి, శిరీష, నిఖిల, సంకల్ప, భవాని, మీనా, లతశ్రీ, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలో ఆర్థిక చేయూత

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేశ్

గోల్నాక కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 22 : పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 23 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.7.54లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తమ కార్యాలయం సిబ్బంది సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ

అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు

శ్రీ మహాదేవ్ హనుమాన్ మందిర్ ప్రాంగణంలో నిర్వహించిన పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు

అంబర్‌పేట, డిసెంబర్ 22 : అయ్యప్పస్వామి మహా పడిపూజ ఆవుల రాములు గురుస్వామి, అఖిల్ కత్తిస్వామి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా జరిగింది. వాసుదేవన్ నంబుద్రి గురుస్వామి చేతుల మీదుగా జరిగిన ఈ పడిపూజలో శ్రీభవాని మహాశాస్తా భజన సమాజ్ బృందం ఆలపించిన అయ్యప్ప భజన గీతాలు అలరించాయి. శ్రీనుస్వామి ఆధ్వర్యంలో స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. సతీశ్ గంట స్వామి, చక్రధర్, తనిష్క్, గురుస్వాములు జెల్లి యాదగిరి, చంద్రమౌళి, తవిటి వెంకటేశ్ ముదిరాజ్, మురుగన్, చంద్రమౌళి, స్వామి, బీరప్ప, రాఘవ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఆగాపురా మహాదేవ్ ఆలయం ఆవరణలో ఆదివారం డి. బాల్‌రాజ్ గురుస్వామి 32 వ మహా పడి పూజ కార్యక్రమాన్ని భక్తి,శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ అయ్యప్ప స్వామి ఆలయ పూజారి మురళి గురుస్వామి పూజలు చేయగా మాసరస్వతి భజన మండలికి చెందిన బండారి రమేశ్ భజనలతో భక్తులను పరవశింప జేశారు.

కాచిగూడ : గురుస్వామి ఆంధ్రపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ శ్రీ సాయిరెసిడెన్సీలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం వెంకట్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. గణపతి హోమంతో పూజ కార్యక్రమం ప్రారంభమై అయ్యప్పస్వాముల నామ స్మరణలతో ఖర్కానలైన్ ప్రాంతమంతా సాయంత్రం వరకు మారుమోగింది. ఈ అయ్యప్ప పూజలో రాము, సాయికుమార్ గురుస్వామి, స్వాతి, ప్రణిత, భోగస్వామి, పాక స్వామి, నాగులు, స్వామి కృష్ణ, మహేందర్, రమేశ్, ఆంధ్రపు రాజు, రాంబాబు, లక్ష్మీనారాయణ, చారి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, అయ్యప్పస్వాములు హాజరై దర్శించుకున్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న శ్రీనివాస్, పాకస్వామి తదితరులు

పీఈటీ అసోసియేషన్ గ్రేటర్ అధ్యక్షుడిగా కట్టా శ్రీనివాస్

ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్(పెటా) గ్రేటర్ కమిటీకి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి. హరిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్. దినేశ్ కుమార్, కార్యదర్శిగా సీహెచ్. శ్యాంరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బీరం విక్రం, మహిళా విభాగం నుంచి ఉపాధ్యక్షురాలిగా సెరినా హెలెన్‌లె ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు నూతన అధ్యక్షుడితో పాటు కమిటీ సభ్యులను సన్మానించారు. నక్క శ్రీనివాస్, శ్రీలత, కె. బాల్‌రాజ్, బీరం సునీల్ కుమార్, కె.వి. ప్రకాశ్, డాక్టర్. రాజేందర్ రాజు, చంద్ర కాంత్, నవనీత పాల్గొన్నారు. – కార్వాన్/ మెహిదీపట్నం

'ఆగమ భారతం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, చిలుకూరు దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్

రవీంద్రభారతి, డిసెంబర్ 22: ప్రముఖ నృత్య గురువు, పద్మభూషణ్ స్వప్న సుందరి రచించిన 'ఆగమ భారతం' పుస్తకావిష్కరణ సభ సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్, పరంపర డ్యాన్ మ్యూజిక్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజ్‌లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఆగమ భారతం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయేష్‌రంజన్ మాట్లాడుతూ.. ఆగమ భారతంలో భారతదేశపు పురాతన ఆలయ నృత్య, సంగీత వ్యవస్థకు విశిష్ట స్థానం ఉందన్నారు. సాంస్కృతిక చరిత్రపై స్వప్న సుందరి కఠోర పరిశోధన చేసి ఆలయాల నృత్య ప్రయాణాన్ని పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి పుస్తకాలు రచించాలని ఆయన ఆకాంక్షించారు. చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ మాట్లాడుతూ.. స్వప్న సుందరి ఆగమ శాస్త్రంలో విద్యాపరమైన విలువలను ఆలయ నృత్య సంప్రదాయాలను తెలియజేశారని పేర్కొన్నారు. ఈ పుస్తకం అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ డైరెక్టర్ పద్మకళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను కేంద్రం తక్షణమే అరికట్టాలి

ర్యాలీలో పాల్గొన్న సంఘటన్ మంత్రి సురేందర్ సురానాజీ, లక్ష్మణ్‌రావు తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 22: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అరికట్టి, న్యాయం చేయాలని సంఘటన్ మంత్రి సురేందర్ సురానాజీ డిమాండ్ చేశారు. తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని ఖండిస్తూ ఆదివారం భారీ ర్యాలీ తీశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన సంఘటన్ ప్రతినిధు లు కాచిగూడ శ్యామ్‌బాబా మందిర్ నుంచి వీర్‌సావర్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని రక్షించడానికి మోదీ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందూవులపై ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయడం పిరికి పంద చర్య అని అన్నారు. దీంతో బంగ్లాదేశ్‌లోని హిందువులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌కుమా ర్, శ్రీనివాస్‌గుప్తా, రాఘవకుమార్, భవాని, కిరణ్, ప్రియాచారి, దీక్షిత్, నరేశ్, వినయ్, తివారి, మనోజ్, తరంజీత్‌సింగ్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ ..

ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదరగుప్తా

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 22 : శీతాకాలంలో చలి తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పేదలకు తమ వంతు సహాయంగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర గుప్తా అన్నారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఐఐసీఎం కళాశాలల సంయుక్తాధ్వర్యంలో కోఠిలోని సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో బాలింతలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్ గుప్తా, కోశాధికారి లింగా ప్రకాశ్‌గుప్తా, ఐపీపీ మ్యాడం దయాకర్‌గుప్తా, ఐఐసీఎం కళాశాల ప్రిన్సిపాల్, మహాసభ ప్రాజెక్ట్ కన్వీనర్ కూర రఘువీర్ గుప్తా తదితరులతో కలిసి బాలింతలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అడ్మినిస్ట్రేషన్ రేపాక వెంకటేశ్వర్లు, అదన పు ప్రధాన కార్యదర్శి కొక్కొళ్ల సత్యం గుప్తా, సహాయ కోశాధికారి చింతల్ ఘట్ శ్రీరాం గుప్తా, పీఆర్‌వో దేవతా శ్రీనివాస్ గుప్తా, ప్రాజెక్ట్ చైర్మన్ సరాబు ఉదయ్ భాస్కర్ గుప్తా, ప్రాజెక్ట్ కో చైర్మన్ కటకం వినోద్ కుమార్, ఐఐసీఎం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమలరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా ం ఆఫీసర్ లు సత్యనారాయణ, రామ క్రిష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వసంత్‌కుమార్, బి. శ్యాంసుందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్‌లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, డిసెంబర్ 22 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో 11 కేవీ చాచానెహ్రూ పార్కు ఫీడర్,11 కేవీ ఖాదీ భండార్ ఫీడర్,11 కేవీ పోలీస్ మెస్ ఫీడర్ ప్రాంతాలలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి
మధ్యాహ్నం 1 గంటల వరకు..

మాసాబ్‌ట్యాంక్,పోచమ్మ బస్తీ,శ్రీరాం నగర్ కాలనీ,చాచా నగర్ బస్తీ,ఎంజీన్ నగర్,ఖాదీ భండార్,హశం మసీద్,చాచా నెహ్రూ పార్కు,ధోబీఘాట్ ప్రాంతాలు

మధ్యాహ్నం 2 నుంచి
సాయంత్రం 5 గంటల వరకు..

అహ్మద్‌నగర్, మాసాబ్‌ట్యాంక్, గార్డెన్ టవర్స్, పోలీస్ మెస్, ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్, ఫస్ట్‌లాన్సర్, డైమండ్ హోటల్, ఫజల్ రెసిడెన్సియల్,బంజారా ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు

సనాతన ధర్మ పరిరక్షణకు శిరీష కృషి అభినందనీయం

నల్లకుంట శంకరమఠంలో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయం–పరిరక్షణ కార్యక్రమంలో ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి

అంబర్‌పేట, డిసెంబర్ 22: సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆస్ట్రేలియాలో డా.శిరీషజయంత్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ కవి, విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ వేదిక్ స్టడీస్(ఆస్ట్రేలియా) ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గీతా ఫౌండేషన్ సహకారంతో ఆదివారం నల్లకుంటలోని శంకరమఠంలో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, పరిరక్షణ అనే అంశంపై జరిగిన వైదిక సభకు ముఖ్య అతిథిగా రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విదేశాలలో ఉన్న భారతీయ బాల బాలికలకు వేదాలు, పురాణాలు, సంస్కృతి సంప్రదాయాలపై అంతర్జాల వేదికగా డా.శిరీష జయంత్ తరగతులు నిర్వహిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విశిష్ట అతిథిగా మాడపాటి హనుమంతరావు పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ శివలంక భవాని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసి ఆశీర్వదించారు. కార్యక్రమ ప్రారంభంలో విద్యార్థులు తాము నేర్చుకున్న శ్లోకాలు, పద్యాలు, కీర్తనలు చక్కగా ఆలపించి సభికుల ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో గీతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బడేసాబ్, గిరిజా రాణి, సంగీత, వెంకట్, జయంత్, విమల తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు కార్యవర్గం

సమావేశంలో పాల్గొన్న హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు నూతన అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్, సభ్యులు

కాచిగూడ, డిసెంబర్ 22: అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు సభ్యుల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న 18 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్, ఉపాధ్యక్షులు సి. నందకిశోర్ యాదవ్, అనుంతుల అనిల్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్‌విగ్, కోశాధికారి సాయిగిరిధర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ప్రచార కార్యదర్శులు భీమా గౌని కృష్ణాగౌడ్, ఎం.మహేందర్, జాయింట్ కార్యదర్శి రతన్ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ కొండ శ్రీనివాస్ రావు, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, దల్వీర్‌సింగ్, సత్యనారాయణ, నర్సింహులు, నరోత్తమరెడ్డి, రామకృష్ణ, లక్ష్మణ్‌రావు, కుశాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్, ఫ్లోర్‌లీడర్, శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు చేసిన సేవలను యథావిధిగా కొనసాగిస్తామని ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.

కుమ్మర్లను పూజారులుగా నియమించాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి విన్నవిస్తున్న కుమ్మర సంఘం నాయకులు

అంబర్‌పేట, డిసెంబర్ 22 : గ్రామదేవతల దగ్గర కుమ్మర్లను పూజారులుగా నియమించే విధంగా ప్రభుత్వ జీవో కోసం కృషి చేయాలని కోరుతూ కుమ్మర సంఘం నాయకులు పలువురు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆదివారం కలిసి విన్నవించారు. సంఘం నాయకులు రేపాక రాంబాబు ప్రజాపతి, కుంభంపాటి సత్యనారాయణ ప్రజాపతి, ములుగు జిల్లా చంద్రన్న ప్రజాపతి, హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు ప్రభాకర్ ప్రజాపతి, ఎల్బీనగర్ శ్రీశైలం, మల్కాజిగిరి నుంచి సురేందర్, గుండ్లపల్లి రాంచంద్రయ్య, వట్టం విజయ్‌కుమార్, మాడుగుల జానయ్య తదితరులు మల్లన్నను కలిసి మట్టి పాత్రలు అందజేశారు. జోవో కోసం ప్రయత్నించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించి అభివృద్ధి పనులను చేపట్టాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి నాంపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. నూతన పనులను చేపట్టడానికి ప్రతిపాదనలను రూపొందించాలని ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ఒవైసీ ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌కు సూచించారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 22

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా: తలసాని

బేగంపేట్, డిసెంబర్ 22: అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఇటీవల మోండా మార్కెట్‌లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదు షాపులు దగ్ధమైన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తిరుమల తిరుపతి వెంకన్న దర్శనానికి వెళ్లారు. దీంతో ప్రమాద స్థలికి వెళ్లలేక పోయారు. కాగా బాధితులు ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. అన్ని విధాలుగా ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు. సోమవారం అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, మహేందర్ ఉన్నారు.

అజంతా రైల్లో దొంగతనం

కాచిగూడ, డిసెంబర్ 22: అజంతా రైల్లో ప్రయాణికుని నగదు, ఫోన్‌ను దొంగిలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. వరంగల్ ప్రాంతానికి చెందిన కలాల్ వికాస్(31)అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా నాందేడ్ రైల్వేస్టేషన్‌లో బ్యాగును దొంగిలించారు. అందులో రూ.5 వేల రూపాయలు, 2 ఫోన్‌లు, ఆధార్‌కార్డులు, ఉన్నట్లు తెలిపారు. ఆదివా రం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని నాందే డ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

గోసంరక్షణ కోసం పాదయాత్ర

గో సంరక్షణ కోసం నిర్వహిస్తున్న పాదయాత్ర నిర్వాహకులను సన్మానించిన నాయకుడు వెంకటేశ్ తదితరులు.

– అబిడ్స్, డిసెంబర్22

వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ లోని బడీ మసీదు వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్నారు. ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ సహకారంతో మల్లేపల్లి డివిజన్‌లో డ్రైనేజీ, వాటర్, రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నామని అన్నారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 22

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలి

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 22

ఆత్మరక్షణకు కరాటే అవసరం

బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి, చాన్సలర్ నిరంజన్‌రావు, గోపాల్‌రెడ్డి

కాచిగూడ, డిసెంబర్ 22: ఆత్మరక్షణకు కరాటే ఆయుధంలా పనిచేస్తుందని జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన కరాటే విద్యార్థులకు ఆదివారం బ్లాక్ బెల్ట్‌లను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరాటే నేర్చుకుంటే ఆత్మ స్థైర్యంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం చాన్సలర్ నిరంజన్‌రావు, జీవీఆర్ అకాడమీ వ్యవస్థాపకుడు జీఎస్. గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, బ్లాక్ బెల్ట్‌లు కరీం, అమృతారెడ్డి, ఘనసంతోషిని తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కార్యక్రమంలో చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి

చిక్కడపల్లి, డిసెంబర్ 22: కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. టీయూజేసీ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవన్‌లో కళాకారుల హక్కుల సాధనకై ఆట పాట నిర్వహించారు. చైర్మన్, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారులది కీలకమైన పాత్ర అని అన్నారు. కోశాధికారి చంద్రశేఖర్, గంటి చంద్రుడు, షేఖ్ షావలి, మోహన్ బైరాగి, కృష్ణసాగర్ అయ్యవారి యాదగిరి, హన్మంత్‌రావు,